ఘనంగా ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న హెచ్‌సీయూ ఆచార్యులు కిశోర్‌కుమార్

కొండాపూర్, జూలై 27: రోజురోజుకు పెరిగిపోతున్న జనాభాతో సహజ వనరులు తగ్గిపోతుండటంతో పాటు వృథా చేయడాన్ని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేంద్రీయ విశ్వవిద్యాలయం ఎర్త్, ఓషియన్, అట్మాస్పియర్ సైన్సెస్ ఆచార్యులు జీ కిశోర్ కుమార్ అన్నారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మాదాపూర్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ అధ్వర్యంలో ప్రకృతి పరిరక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెచ్‌సీయూ ఆచార్యులు కిశోర్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విపరీతంగా పెరిగిపోతున్న జనాభాతో మానవ జీవన శైలికి అనుగుణంగా ప్రకృతి, సహజ వనరులను వినియోగించుకోవడంతోపాటు వృథా చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవలింగం, ఉపాధ్యాయులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రతిబింబ్-2024

మాదాపూర్‌లోని మెరీడియన్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రతిబింబ్-2024 వేడుకలు శనివారం ఉత్సాహంగా జరిగాయి. ఈనేపథ్యంలో పాఠశాల ఆవరణలో జరిగిన ఇంటర్ స్కూల్ కాంపిటీషన్‌లో నగరంలోని 51పాఠశాలలకు చెందిన సుమారు 3వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా మెరీడియన్ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు బుట్టా రేణుక పాఠశాల అధ్యాపక బృందంతో కలిసి హాజరై మాట్లాడారు. ఇందులో ముఖ్యంగా ఇండోర్ గేమ్స్, సంగీతం, ఫ్యాషన్ షో, చిత్రలేఖనం, నాటకాలు తదితర విభాగాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఇందులో ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహమతులతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. **– మాదాపూర్, జూలై 27**

ఆకట్టుకున్న స్వరార్చన

మాదాపూర్, జూలై 27: కళాకారులు సంకీర్తనలతో సందర్శకులను అలరించారు. మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో శనివారం వారాంతపు సంస్కృతిక కార్యక్రమంలో భాగంగా అన్నమయ్యపురం అధ్యక్షురాలు, పద్మశ్రీ డాక్టర్ శోభరాజు ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి సంకీర్తనల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తబలా శ్రీనివాస్, ప్యాడ్‌పై శ్రీనివాస్ వాయిద్య సహకారం అందజేయగా డాక్టర్ శోభరాజు కళాకారులను అభినందించి శాలువా కప్పి జ్ఞాపికలు అందజేశారు. అనంతరం స్వామి వారికి పూజలు చేసి తీర్థ ప్రసాదులు అందజేశారు.

విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చాలి

జడ్సీ ఉపేందర్‌రెడ్డి

పరిసరాలను పరిశీలిస్తున్న జడ్సీ ఉపేందర్‌రెడ్డి

మియాపూర్, జూలై 27: పెరుగుతున్న ట్రాఫిక్ నేపథ్యంలో రహదారుల విస్తరణను ప్రాధాన్యతగా చేపడుతున్నట్లు జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందుకోసం ఆస్తుల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు విస్తరణకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చాలన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జడ్సీ ఉపేందర్ రెడ్డి శనివారం పర్యటించి మల్కంచెరువు, ఖాజాగూడ, గచ్చిబౌలి, క్యూ మార్ట్ జంక్షన్‌లను ఆయన పరిశీలించారు. ఫ్రీలెఫ్ట్‌లతో పాటు రహదారులను విస్తరించాల్సిన ప్రాంతాలను అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జోన్‌లోని శేరిలింగంపల్లి , చందానగర్ సర్కిళ్ల పరిధిలో పలు ప్రాంతాల్లో రహదారుల విస్తరణను ప్రాధాన్యతగా చేపడుతున్నట్లు తగు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ స్తంభాలు రహదారిపైకి ఉన్నందున వాటిని తగు జాగ్రత్తలతో పక్కకు మార్చాలని జడ్సీ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. పట్టణ ప్రణాళిక, ఎలక్ట్రికల్ విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. రహదారుల విస్తరణ సందర్భంగా ఒక్క చెట్టును కూడా కొట్టవద్దని, సురక్షిత పద్ధతిలో ఇతర ప్రాంతాలకు తరలించి నాటాలన్నారు. ప్రధాన రహదారుల వెంట గోడలపై అందమైన ఆలోచింపజేసే చక్కని చిత్రాలు గీయించాలని, అందుకు అనువైన ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని జడ్సీ పేర్కొన్నారు. పరిశుభ్రత నిర్వహణ చేపట్టి, చెత్త వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించాలని జడ్సీ ఆదేశించారు. ఆయన పలు విభాగాల అధికారులున్నారు.

మెడికవర్‌లో అంతర్జాతీయ ఈఎన్‌టీ సదస్సు



అంతర్జాతీయ ఈఎన్‌టీ సదస్సులో పాల్గొన్న వైద్య నిపుణులు

కొండాపూర్, జూలై27 : ఈఎన్‌టీ రంగాన్ని అభివృద్ధి చేయడానికి, సహకారాన్ని పెంపొందించడం, ప్రాక్టీషనర్ల నైపుణ్యాలను మరింతగా పెంపొందించుకునేందుకు అంతర్జాతీయ ఈఎన్‌టీ సదస్సు ఉపయోగకరంగా ఉంటుందని మలేషియాకు చెందిన ప్రొఫెసర్ ప్రిపేగెరన్ నారాయణ్ అన్నారు. శనివారం హైటెక్‌సిటీలోని మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ ఈఎన్‌టీ సదస్సులో వివిధ దేశాలు, రాష్ట్రాలకు చెందిన ఈఎన్‌టీ నిపుణులు పాల్గొని తమ నైపుణ్యాలను పంచుకున్నారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ నారాయణ్ మాట్లాడుతూ...ఇలాంటి అంతర్జాతీయ సదస్సుల నిర్వహణ ద్వారా ప్రాక్టీషనర్లకు నిపుణల నుంచి విలువైన సలహాలు, సూచనలు పొందే అవకాశం లభిస్తుందన్నారు. అనంతరం లైవ్ సర్జరీని విచ్చేసిన ప్రాక్టీషనర్లకు చూపించారు. నూతన టెక్నాలజీలు, వైద్య విధానాలను అందిపుచ్చుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ దవాఖాన డైరెక్టర్ డాక్టర్ శరత్‌రెడ్డి, డాక్టర్ ఘోష్, డాక్టర్ సంపూర్ణ, సతీశ్ కైలాసం తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని వాహనాలు సీజ్

కుత్బుల్లాపూర్,జూలై 27 : రాత్రి సమయంలో అధిక లోడ్‌తో వెళ్లే వాహనాలను శుక్రవారం అర్ధరాత్రి దుండిగల్‌లో తెలంగాణ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో పలు వాహనాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడవడంతో వాటిని సీజ్ చేశారు. మోటరు వాహనాల చట్టం కింద రోబో ఇసుక, ఇటుకలు, 20 ఎంఎంఎం చిప్‌లను తరలిస్తున్న 19 లారీలపై కేసు నమోదు చేసి 12 లారీలను సీజ్ చేశారు. అధిక లోడ్‌తో వెళ్లే 10 వాహనాలు, పర్మిట్‌లేని కేసులు 3, ఫిట్‌నెస్ లేని కేసులు 3, డ్రైవింగ్ లైసెన్స్‌లేని 2 కేసులు, పన్నువిధించని 1 వాహనాలకు 3,82,509 జరిమానా విధించగా, 8 లారీలపై మైన్స్, మినరల్ డెవలప్‌మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ కింద రాయల్టీ కేసును అధికారులు బుక్ చేసి వాటిపై 1లక్ష 3461 జరిమానాను విధించిన్నట్లు సమాచారం.

ఆకట్టుకున్న భరతనాట్య, కథక్ నృత్య ప్రదర్శనలు

విదేశాల్లో ఉంటున్న దేశ సంస్కృతి, సంప్రదాయాలపై ఉన్న మక్కువతో తరణి కోవెల్లంపూడి భరతనాట్యంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నది. అమెరికాలోని కాలిఫోర్నియాలో నివాసం ఉంటున్న తరణి శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో భరతనాట్య నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్నది. ప్రదర్శనల్లో శ్రీ విజ్ఞ రాజం భజే, ఎందరో మహానుభావులు, కళింగ నర్తనం అంశాలను భరతనాట్య నృత్యరూపకంలో ప్రదర్శించిన తీరు ఆద్యంతం ఆకట్టుకున్నది. అనంతరం తరంగిణి కథక్ అకాడమీ గురువులు సుబ్రత్ సర్కార్ శిష్య బృందం గణేశ వందన, కృష్ణ వందన, తీన్‌తాల్, సరస్వతి వందన, తుమ్రి, తరనా అంశాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. **– కొండాపూర్, జూలై 27**

కార్పొరేట్‌లో ఉచిత వైద్య సేవలు: ఎమ్మెల్యే గాంధీ



సీఎం సహాయనిధి చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే గాంధీ. చిత్రంలో కార్పొరేటర్లు శ్రీనివాస్, గంగాధర్‌రెడ్డి

మియాపూర్, జూలై 27 : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్‌లకు చెందిన స్వాతి , రాజశేఖర్ రెడ్డి, లక్ష్మీనాయుడులకు సీఎం సహాయ నిధి పథకం కింద అత్యవసర వైద్య సేవల నిమిత్తం మంజూరైన రూ.63వేల ఆర్థిక సాయం చెక్కులను కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, గంగాధర్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శనివారం తన నివాసంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయనిధితో కార్పొరేట్ దవాఖానలలో ఉచిత వైద్య సేవలు పొందే వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

– గచ్చిబౌలి డివిజన్ బసవ తారకనగర్‌లో ఇండ్లు కోల్పోయిన బాధిత పేద ప్రజలకు న్యాయం చేయాలని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ఎమ్మెల్యే గాంధీని కోరారు. ఈ మేరకు కాలనీ వాసులతో కలిసి ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఇండ్లు నష్టపోయిన పేదల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, న్యాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

– శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆషాఢ మాస బోనాల శుభాకాంక్షలు తెలిపారు. బోనాలను ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం ఆలయాలకు తగు నిధులిచ్చి తోడ్పాటునందిస్తున్నదన్నారు. ఆలయాల వద్ద తగు ఏర్పాట్లు వసతులు కల్పించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన

హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేశ్‌నగర్, హైదర్‌నగర్‌లలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్‌రావు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో సమస్యల పరిష్కారం కోసం తాను పర్యటిస్తున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి తాగునీరు డ్రైనేజీ రహదారుల వంటి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. **– మియాపూర్, జూలై 27**

బోనాల ఏర్పాట్లు పరిశీలన

మియాపూర్, జూలై 27: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని చిత్తారమ్మ దేవాలయంలో ఆదివారం జరగనున్న బోనాల పండుగ నేపథ్యంలో పలు విభాగాలతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజాదేవి శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని, తగు వెలుతురు పారిశుద్ధ్య నిర్వహణ ట్రాఫిక్ సమస్యల్లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారావు ఉన్నారు.

సాయివిద్యానికేతన్‌లో ఘనంగా బోనాలు

సంస్కృతి, వారసత్వాన్ని విద్యార్థులు తెలుసుకునేందుకు పండుగలు తోడ్పడుతాయని విద్యావేత్తలు అన్నారు. జగద్గిరిగుట్ట మఖ్దూంనగర్‌లోని శ్రీసాయివిద్యానికేతన్ కరస్పాండెంట్ ఆంజనేయులు నేతృత్వంలో శనివారం బోనాలు ఘనంగా జరిపారు. పాఠశాల ఆవరణలో అమ్మవారి ప్రతిమకు కార్పొరేటర్ జగన్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్‌రషీద్ హాజరై పూజలు చేశారు. అనంతరం విద్యార్థులు బోనాలతో అమ్మవారు, పోతరాజుల వేషధారణలో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లారు. ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు కృష్ణవేణి, మల్లేశ్వరి, రిజిత, రత్నకుమారి, ఫాతిమా, ప్రశాంతి, మహేశ్వరి తదితరులు, విద్యార్థులు పాల్గొన్నారు. **– జగద్గిరిగుట్ట, జూలై 27**

ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి

సూరారంకాలనీ లాస్ట్‌బస్టాప్ వద్ద కలాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న డిజేబుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

మియాపూర్/కుత్బుల్లాపూర్, జూలై 27: దేశ రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ ఏపీజే.అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతిని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మబండలో కలాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాస్కర్, మున్నా, సయ్యద్, రవి, జగదీశ్, పోశెట్టి, నాగేశ్, రాజు, మహేశ్, నజీర్, జనార్దన్ పాల్గొన్నారు.

– నగర అభివృద్ధిలో బడ్జెట్‌లో రూ.10వేల కోట్లు కేటాయించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ వెంకటేశ్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట సమ్మారెడ్డి, పోశెట్టి ఉన్నారు.

– కుత్బుల్లాపూర్ : మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా శనివారం సూరారం లాస్ట్‌బస్టాప్ వద్ద తన విగ్రహానికి డిజేబుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పూలదండలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అంజయ్యగౌడ్, ఉపాధ్యక్షుడు యాదయ్యయాదవ్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, పాండు, సలీం, యు.అంజయ్య, కాలనీవాసులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వ్యక్తి మృతి

కుత్బుల్లాపూర్,జూలై 27:అనారోగ్యంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం అలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జీడిమెట్ల హెచ్‌ఏఎల్ కాలనీలో ఓ పురాతనమైన ఇంట్లో నివాసం ఉంటున్న శ్రీనివాస్(52) అనే వ్యక్తికి వివాహం కాలేదు. గత పదేళ్లు ఉద్యోగం లేకుండా ఉండటంతో చిన్నచిన్న పనులు చేసుకొని జీవనం గడుపుతున్నాడు. అదే క్రమంలో మద్యం అధికంగా సేవించడం ద్వారా అనారోగ్యానికి గురయ్యాడు. అతడిని చూసుకునే వారు ఎవరూ లేకపోవడంతో గత కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. తాను ఉంటున్న ఇంట్లో నుంచి వాసన రావడంతో చుట్టుపక్కల వారు వెళ్లి తలుపులు తీసి చూడగా శ్రీనివాస్ చనిపోయి దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి సోదరి సత్యప్రియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that I. Mrs. Sunitha Agarwal W/o. Late. Sudhir Kumar Agarwal 2. Mr. Amit Agarwal S/o. Late. Sudhir Kumar Agarwal 3. Mr. Sumit Kumar Agarwal S/o. Late. Sudhir Kumar Agarwal are proposing to mortgage the below mentioned property in favor of my client M/s. Yes Bank Ltd. having its office at Begumpet, Hyderabad in order to avail a loan facility from my client. That the said mortgagors have represented that, originally Late. Sudhir Kumar Agarwal was the owner of subject property, who died on 16.07.2020. On his demise the above said parties along with Mrs. Shuchismita Goel D/o. Late. Sudhir Kumar Agarwal have partitioned the above property under a Registered Partition deed No. 20957/2023, being the legal of Late. Sudhir Kumar Agarwal, wherein the below mentioned property was allotted to their share. This notice is caused calling for any claims, objections whatsoever. In the event of any such claim/objection etc. they may contact the undersigned in the below mentioned address with all relevant documents within 7 days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage. The claims thereafter if any shall not be entertained.

SCHEDULE OF PROPERTY

All that the Plot No. A-1 on IDA, in survey No. 374/Part, admeasuring 2016.67 Sq. Yards or 1686.14 Sq. meters, situated at IDA Kukatpally Village, Quthbullapur Village and Mandal, Medchal-Malkajgiri District and bounded by:- North: Plot No. A-3, IDA South: Neighbours Plot East : Road No. 3 West : APIIC Pump house.

Sd/- **K. RAJA GOPAL REDDY**
& Associate Advocates
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park Hyderaguda, Hyderabad -29.
Ph: 040-23210728, 9866313940

నిధుల దుర్వినియోగంపై పోలీసులకు ఫిర్యాదు

దుండిగల్,జూలై 27:నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, బాచుపల్లిలోని కౌసల్య కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, కోశాధికారి రంజిత్ కాలనీ సంక్షేమ నిధి దుర్వినియోగానికి పాల్పడ్డారని బాచుపల్లి పోలీసులకు కాలనీవాసులు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కౌసల్య కాలనీకి చెందిన మల్యాల రమణి అనే మహిళ మాట్లాడుతూ.. కాలనీ అధ్యక్షుబు, కోశాధికారి గత మూడు ఏండ్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ కాలనీ అభివృద్ధికి జమ చేసిన సంక్షేమ సంఘం నిధి విషయంలో పలు అవకతవకలకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సుమారు రూ.40లక్షల నిధులకు సంబందించి సరైన లెక్కా పత్రం లేకుండా అందు లో సుమారు రూ.8 లక్షల తమ సొంత అకౌంట్లల్లో జమ చేసుకున్నారని, వాటికి కూడా లెక్కలు చెప్పకుండా కాలనీ వాసులను మభ్యపెడుతున్నారన్నారు. ప్రశ్నించిన వారిని బెదిరించడమే కాకుండా రూ.8లక్షల కాలనీ సంక్షేమ నిధి దుర్వినియోగానికి పాల్పడిన అధ్యక్షుడు, కోశాధికారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని కాలనీ వాసులకు న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన వారిలో కొల్లి సత్యనారాయణ, రంగారెడ్డి, బాలగంగాధర్, గొల్ల కృష్ణ, సంతోష్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

వీధి కుక్కల నివారణకు ప్రత్యేక చర్యలు

దుండిగల్, జూలై 27:వీధి కుక్కల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని దుండిగల్ మున్సిపాలిటీ కమిషనర్ సత్యనారాయణ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్,శంభీపూర్‌లోని వివిధ వార్డుల్లో శనివారం వీధి కుక్కలను పట్టుకున్న మున్సిపల్ సిబ్బంది అనంతరం వాటిని బ్లూ క్రాస్ సొసైటీకి అప్పగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..వీధి కుక్కలకు పిల్లలు పుట్టకుండా స్టెరిలైజేషన్ ఆపరేషన్ చేయడంతోపాటు వాటికి యాంటిరేబీస్ టీకా వేసి తిరిగి వదిలిపెట్టడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో బ్లూ క్రాస్ సొసైటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వీధి కుక్కలను పట్టుకుంటున్న సిబ్బంది

బోనాలకు గ్రామ దేవతల ఆలయాలు ముస్తాబు

- విద్యుత్ దీపాలు, పూలతో ఆలయాల అలంకరణ
- ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీలు

కొలువైన చిత్తారమ్మ అమ్మవారు

కూకట్‌పల్లి చిత్తారమ్మ దేవాలయం వద్ద బోనాల వేడుకల ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, ఈవో అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులు

కొలువైన పోచమ్మ అమ్మవారు

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 27 : కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో ఆషాఢం బోనాలకు గ్రామ దేవతల ఆలయాలన్నీ ముస్తాబైయ్యాయి. నేటి బోనాల వేడుకలకు అమ్మవారి ఆలయాల వద్ద భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ఆలయాలకు రంగులు వేసి సిద్ధం చేయగా.. వేడుకలకు ఆలయాలకు పూలదండలు, రంగురంగుల విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ కాలనీ, బాలాజీనగర్, ఫతేనగర్, బోయిన్‌పల్లి, బాలానగర్, అల్లాపూర్ ప్రాంతాల్లోని గ్రామ దేవతల ఆలయాల వద్ద బోనాల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. గ్రామ దేవతలకు బోనాలతో నైవేద్యాలను సమర్పించే మహిళలు, ఫలహారం బండ్లు, ఘటాల ఊరేగింపుగా వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆలయ కమిటీ అధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

చిత్తారమ్మకు పూజలు..

సుమారు మూడు వందల ఏండ్ల కిందట వరంగల్ జిల్లాలలోని కర్కపట్ల గ్రామం నుంచి చిత్తరమ్మ విగ్రహాన్ని తీసుకొచ్చి.. కూకట్‌పల్లిలో చిత్తారమ్మను ప్రతిష్ఠాపన చేశారు. అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన తర్వాత కొందరు దుండగులు అమ్మవారి తలను తీసేయగా..వారు అక్కడికక్కడే మృత్యువాత పడ్డారు. తిరిగి పునఃప్రతిష్ఠాపన చేసిన తర్వాత నాటి నుంచి నేటి వరకు నిర్విరామంగా పూజలు అందుకుంటున్నారు అమ్మవారు.

పోచమ్మ ఆలయంలో..

విభిన్న ప్రాంతాలకు నిలయమైన కేపీహెచ్‌బీ కాలనీ పోచమ్మ దేవాలయంలో ఇరువై ఏండ్లుగా ఆషాఢం బోనాలు వైభవంగా సాగుతున్నాయి. జేఎన్‌టీయూహెచ్ హైటెక్‌సిటీ రోడ్డులో.. కాలనీ 3వ ఫేజ్‌లో చిన్నగుడిలో కొలువైన గ్రామదేవత ఆలయంలో అప్పుడ పుడు పూజలు జరుగుతుండేవి. కాలనీలో నివసించే సీమాంధ్రులు స్థానికులతో కలిసి అమ్మవారి ఆలయాన్ని అద్భుతంగా నిర్మించడంతో పాటు ఆషాఢం బోనాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. అలాగే మాసాపేటలోని చిత్తరమ్మ దేవాలయం, కైత్తాపూర్ పలు ప్రాంతాల్లో బోనాలు ప్రతి ఏడాది సాగుతున్నాయి.

ఏర్పాట్లు పూర్తి

కూకట్‌పల్లి చిత్తారమ్మ దేవాలయంలో ఆషాఢం బోనాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం దేవాలయ ఈవో అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి చిత్తారమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందలాది సంవత్సరాల చిత్తారమ్మ దేవాలయం వద్ద ఆషాడం బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

■ గాజులరామారం సర్కిల్, సూరారంలోని ధీక్ష పాఠశాలలో బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు, పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల నడుమ అమ్మవారి నామస్మరణతో బోనాల పండుగ వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథులుగా పాఠశాల చైర్మన్ పి.శివయ్య తన సతీమణి తులసితో కలిసి హాజరయ్యారు. అనంతరం వారు విద్యార్థులతో కలిసి అమ్మవారికి పూజలు చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. **–దుండిగల్, జూలై 27**

■ కుత్బుల్లాపూర్ వెంకటేశ్వర నగర్ సత్‌గ్యాన్ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులు తెలంగాణ కట్టుబొట్టుతో నూతన వస్త్రాలు ధరించి బోనాలతోపాటు పోతరాజుల విన్యాసాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జీడిమెట్ల సీఐ బి.మల్లేశ్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థుల బోనాలను తిలకించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం, జీడిమెట్ల ఎస్ఐ బి.ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. **–కుత్బుల్లాపూర్, జూలై 27**

■ మూసాపేట, జూలై 27: పండుగలు సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీకలని నారాయణ విద్యా సంస్థల ఏజీఎమ్ వేణుగోపాల్ అన్నారు. కూకట్‌పల్లి భాగ్యనగర్‌కాలనీలోని నారాయణ ఉన్నత పాఠశాల(ఈకేపీ)ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీసుజాత ఆధ్వర్యంలో అమ్మవారి బోనాల ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించగా.. పోతరాజు వేషధారణతో విద్యార్థులు సందడి చేశారు. వేణుగోపాల్, ఆర్ఐ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకుమారి, పర్యవేక్షణ అధికారి రంజిత్‌కుమార్, ఏఓ మల్లికార్జున్ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

■ మూసాపేట డివిజన్ పరిధిలోని పంచశీల ఉన్నత పాఠశాల ఆవరణలో బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంప్